# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 31 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 08 | పేజీలు 08 | వెల : 6/-


# మను మరో చరిత్ర



**పారిస్:** ఫ్రాన్స్ రాజధాని పారిస్ వేదికగా జరుగుతున్న ఒలింపిక్స్‌లో భారత్ రెండో పతకం గెలుచుకుంది. మంగళవారం షూటింగ్‌లో భారత్‌కు చెందిన మను బాకర్‌సరబ్‌జ్యోత్ సింగ్ జోడీ కాంస్య పతకం సాధించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో మను బాకర్‌సరబ్‌జ్యోత్ సింగ్ జంట 16 పాయింట్లతో కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ఇక ఈ ఒలింపిక్స్‌లో మను బాకర్‌కు ఇది రెండో పతకం కావడం విశేషం. ఇంతకుముందు మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో కూడా మను కాంస్య పతకం గెలుచుకున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో స్వాతంత్ర భారత చరిత్రలో ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి క్రీడాకారిణిగా మను బాకర్ చరిత్ర సృష్టించింది. 1900లో ఆంగ్లోఇండియన్ అథ్లెట్ నార్మన్ ప్రిచర్డ్ అథ్లెటిక్స్‌లో రెండు రజత పతకాలు సాధించాడు. ఆ తర్వాత ఓ భారత ఒకే ఒలింపిక్స్‌లో ఇలాంటి ఘనత సాధించడం ఇదే తొలిసారి. ఇక మంగళవారం కాంస్యం కోసం జరిగిన పోరులో మనుసరబ్‌జ్యోత్ జోడీ అద్భుత ఆటను కనబరిచింది. ఒత్తిడిని దరిచేరకుండా లక్ష్యం దిశగాఅడుగులు వేసింది. దక్షిణ కొరియాకు చెందిన లియెజిన్ జంట పోటీని తట్టుకుంటూ మను జోడీ ముందుకు సాగింది. ఇదే క్రమంలో 16 పాయింట్లను సాధించి కాంస్య పతకాన్ని దక్కించుకుంది. కొరియా జంట 10 పాయింట్లు మాత్రమే సాధించి పతకం గెలిచి ఛాన్స్ కోల్పోయింది. కాగా, పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు ఇప్పటి వరకు రెండు పతకాలు లభించాయి. మహిళల వ్యక్తిగత షూటింగ్‌తో పాటు మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ ఈ పతకాలు సాధించింది. మరోవైపు చారిత్రక ప్రదర్శనతో కాంస్య పతకం సాధించిన మనుసరబ్‌జ్యోత్ జోడీపై దేశ వ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు ఈ జంటను అభినందించారు. అంతేగాక సోషల్ మీడియా వేదికగా మను బాకర్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# ధాన్యం స్కాం.. 1100 కోట్లు!

- కొనుగోలులో భారీ కుంభకోణం.. సభాసంఘం వేయాలని బీఆర్ఎస్ పట్టు
- ససేమిరా అన్న సర్కారు.. రికార్డులు సభాపతి ముందు ఉంచేందుకూ నో
- వెల్‌లోకి దూసుకెళ్లిన ఎమ్మెల్యేలు.. స్పీకర్ పోడియం ముందు బైఠాయింపు
- విచారణకు తిరస్కరించిన ప్రభుత్వం.. సభనుంచి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్
- ధాన్యం టెండర్లలో పారదర్శకతకు పాతరేశారు.. సర్కార్ తీరుపై కేటీఆర్ ఫైర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ధాన్యం కొనుగోలు కుంభకోణంపై మంగళవారం అసెంబ్లీ అట్టుడికింది. పౌరసరఫరాలశాఖలో జరిగిన అవినీతిని బయటపెట్టాలని బీఆర్ఎస్ పట్టుబట్టింది. రూ.1100 కోట్ల గోల్‌మాల్ నిగ్గుతేల్చాలని నిలదీసింది. ఈ వ్యవహారంలో సభాసంఘం వేయాలని డిమాండ్ చేసింది. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను స్పీకర్ ముందు ఉంచాలని పట్టుబట్టింది. బీఆర్ఎస్ లేవనెత్తిన అంశాలను సర్కారు తిరస్కరించింది. సభాసంఘం వేయబోమని ప్రకటించింది. దీంతో సర్కారు తీరుకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సభాసంఘం వేయాల్సిందేనని పట్టుబట్టారు. ప్రభుత్వం తమ డిమాండ్లను ఎంతకూ పరిగణనలోకి తీసుకోకపోవడంతో మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకెళ్లారు. ప్రభుత్వం తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ప్రభుత్వం మొండివైఖరి వీడాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులు పట్టుకుని స్పీకర్ పోడియం ముందు బైఠాయించారు. దీంతో సభలో కొద్దిసేపు ఏం జరుగుతున్నదో తెలియని అయోమయం నెలకొన్నది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో కేటీఆర్ ప్రభుత్వ తీరును నిరసించారు. రూ.1100 కోట్ల అవినీతిపై తమ వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, సభాసంఘం వేస్తే నిజానిజాలు నిగ్గుతేలుతాయని చెప్పారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం 19 పద్దులకు సభ ఆమోదం తెలిపింది. స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేశారు.


## ప్రభుత్వం బుల్డోజ్ చేస్తున్నది

శాసనసభలో సివిల్ సప్లయ్‌శాఖకు సంబంధించిన పద్దులపై జరిగిన చర్చలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రజలకు సన్న బియ్యం ఇస్తే ప్రభుతాన్ని అభినందిస్తామని, కొత్త రేషన్‌కార్డులు జారీని స్వాగతిస్తామని చెప్పారు. కొత్త సభ్యులు 57 మంది ఉన్నారని, ఏ సభలో అయినా ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతిపక్షం చెప్పడానికి అవకాశం కల్పించాలని, దానికి ప్రభుత్వం ఏకీభవించవచ్చు, విభేదించవచ్చు అని పేర్కొన్నారు. సభలో డిస్కషన్.. డిబేట్.. డీసెంట్‌గా జరగాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలో 6.47 లక్షల రేషన్‌కార్డులు ఇచ్చామని చెప్తుంటే ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని ఎలా అంటారని నిలదీశారు. రేషన్‌కార్డుల పంపిణీ సందర్భంగా నల్లగొండలో గొడవలు కూడా జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. మ్యానిఫెస్టోలో దొడ్డువడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పడంపై బీఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ ప్రశ్నించడాన్ని బుల్డోజ్ చేశారని మండిపడ్డారు. 'బయట రూ.35, రూ.42కు దొరుకుతున్న సన్న బియ్యాన్ని మీరు టెండర్ పెట్టి రూ.57కు కొనాల్సిన అవసరం ఏమిటి? ఆ టెండరు రద్దు అయిందా? లేదా? అని కమలాకర్ అడిగితే దానికీ సమాధానం ఇవ్వలేదు. సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్‌లో పారదర్శకంగా

మిగతా 8లో..

# రైతుల్లో సంతోషంతో నా జన్మ ధన్యమైంది

- 12 రోజుల్లో రూ.12 వేల కోట్లు
- రెండో విడత రుణమాఫీ నిధులు విడుదల
- రూ.1.5 లక్షల్లోపు రుణాలున్న 6.40 లక్షల రైతులకు లబ్ది
- అసెంబ్లీ నుంచే ఖాతాల్లో జమ
- సీఎం రేవంత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశానికి ఆగస్టు నెలలోనే స్వాతంత్ర్యం వచ్చిందనీ, ఈ ఏడాది ఆగస్టులోపే తెలంగాణ లోని రైతులందరూ రుణ విముక్తులయ్యారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ జులై, ఆగస్టు నెలలు దేశ చరిత్రలోనే లిఖించదగ్గ నెలలని అభివర్ణించారు. కేవలం 12 రోజుల్లో రూ.12 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత తమదేనని అభిప్రాయపడ్డారు. రైతుల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరు శంకించలేరనీ, తమ ప్రభుత్వ ప్రణాళికలను ఎవరూ ప్రశ్నించలేరంటూ సవాల్ చేశారు. ఏకకాలంలో రూ.31 వేల కోట్లు కేటాయించి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే కొత్త రికార్డు అని గుర్తు చేశారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని తెలియజేశారు. సాధారణంగా ఎన్నికలు వచ్చినప్పుడే కొన్ని పార్టీల నేతలకు రైతులు గుర్తుకు వస్తారని సీఎం అన్నారు. కానీ ఇప్పుడేం ఎన్నికలు, ఓట్లు లేవన్నారు. తమకు రాజకీయ ప్రయోజనాలు కాదనీ, రైతుల ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా మంగళవారం మధ్యాహ్నం అసెంబ్లీ ప్రాంగణం నుంచే రైతు రుణమాఫీ రెండో విడుత నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కౌన్సిల్ ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతోపాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలందరి సమక్షంలో పలువురు రైతులకు చెక్కులు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు. ఇదే వేదిక నుంచి రెండో విడతగా రాష్ట్రంలో రూ.1.5 లక్షల్లోపు పంట రుణాలున్న రైతులందరి రుణాలను మాఫీ చేస్తున్నట్టు సీఎం ప్రకటించారు. మొత్తం 6.40 లక్షల మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6198 కోట్లు జమ చేస్తున్నామని చెప్పారు. రుణవిముక్తి పొందిన లక్షలాది రైతులు తమ ఇండ్లలో పండుగ చేసుకుంటుంటే తమ జన్మ ధన్యమైందని అన్నారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా జులై 18న తొలి విడతగా రూ. లక్ష లోపు రుణాలున్న రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 11 లక్షల మంది రైతులకు రూ.6098 కోట్లు మాఫీ చేసిందనీ, 12 రోజుల వ్యవధిలోనే రెండో విడతగా మరో రూ.6198 కోట్లు విడుదల చేశామన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలతో పాటు సీపీఐ, బీజేపీ ఎమ్మెల్యేలు సైతం పాల్గొన్నారు. పార్టీలకతీతంగా ఈ వేడుకలో పాలుపంచుకున్న నేతలందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. వ్యవసాయం దండుగ కాదు.. పండుగ చేసి చూపిస్తామని 2022 మే ఆరో తేదీన కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్‌లోనే చెప్పిందని సీఎం గుర్తు చేశారు.

మిగతా 8లో..

# త్వరలో రేషన్ కార్డులు జారీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అర్హులందరికీ త్వరలోనే రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆగస్టు 1వ తేదీన కేబినెట్ భేటీలో విధివిధానాలు ఖారారు చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇవ్వనున్నట్లు వివరించారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారందరికీ రూ.500 సిలిండర్ ఇస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్ రేషన్ కార్డుపై అడిగిన ప్రశ్నకు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పారు. మంగళవారం పౌరసరఫరాలశాఖ పద్దులపై వాడివేడి చర్చలు జరిగాయి.

## రేషన్ కార్డులపై గంగుల

కెసిఆర్ చర్యలతో రాష్ట్రంలో ధాన్యం గణనీయంగా పెరిగిందని బిఆర్ఎస్ ఎంఎల్ఎ గంగుల కమలాకర్ తెలిపారు. పౌరసరఫరాల శాఖ ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయలేదని చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల కోసం గ్లోబల్ టెండర్లు ఎందుకు పిలవలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సన్నబియ్యం టెండర్లు రద్దు చేశారా? లేదా అని ప్రశ్నలు వేశారు. కొత్త రేషన్ కార్డులు అన్నారు, ఎప్పుడు ఇస్తారని అడిగారు. కరీంనగర్ పర్యాటక ప్రాజెక్టుకు నిధులు ఇచ్చి పూర్తి చేయాలని కోరారు. కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోస్తే సాగు, తాగునీటి ఇబ్బందులు రావని మాజీ మంత్రి గంగుల కమలాకర్ రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. శాసనసభలో సోమవారం నుంచి గరంగరం చర్చలు జరుగుతున్నాయి.



- కొండచరియలు విరిగిపడి 123 మంది సజీవసమాధి
- పలువురికి గాయాలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- సహాయ కార్యక్రమాలు ముమ్మరం
- రక్షణ చర్యల్లో లెఫ్ట్ సర్కార్

# కేరళలో పెను విషాదం

**వాయనాడ్:** కేరళలో వర్ష బీభత్సం విధ్వంసం సృష్టించింది. వాయనాడ్ జిల్లాలోని మెప్పాడి సమీప ప్రాంతాలలో మంగళవారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ దుర్ఘటనలో 123 మంది సజీవ సమాధి అయ్యారు. 128 మంది గాయపడ్డారు. ఇప్పటి వరకూ 93 మృతదేహాలను వెలికితీశారు. అనేక కుటుంబాల ఆచూకీ తెలియడం లేదు. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చునని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరద నీటిలో అనేక మృతదేహాలు కొట్టుకుపోతున్నాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. తెల్లవారుజామున రెండు గంటలకు, తిరిగి 4.30 గంటలకు విరిగిపడిన కొండచరియల కింద వందలాది మంది చిక్కుకుపోయారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల సంతాప దినాలను ప్రకటించింది. రక్షణ భద్రతా దళానికి చెందిన 200 మంది సైనికులు, ఎన్‌డీఆర్ఎఫ్ దళాలు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టాయి. కేరళ విపత్తు నిర్వహణ దళాలు, అగ్నిమాపక బృందాలు కూడా సహాయక చర్యల్లో నిమగమయ్యాయి. అయితే భారీ వర్షాల కారణంగా సహాయక చర్యలకు అంతరాయం కలుగుతోంది. క్షతగాత్రులకు తక్షణ సేవలు అందించడానికి వైద్య బృందాన్ని ఏర్పాటు చేశారు. సులూర్ వైమానిక స్థావరం నుంచి రెండు హెలికాప్టర్లను కూడా పంపారు. శిథిలాల కింద ఉన్న మృతదేహాలను గుర్తించి బయటికి తీసేందుకు ప్రత్యేక దళాన్ని వినియోగించారు. శిక్షణ పొందిన సైనిక జాగిలాలను కూడా పంపారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అభ్యర్థన మేరకు ప్రత్యేక దళాన్ని పంపాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విధ్వంసం కారణంగా జిల్లాలోని చూరాల్‌మలా ప్రాంతం బాగా దెబ్బతిన్నది. అనేక

మిగతా 8లో..

## బర్దిపూర్ గ్రామంలో ఘనంగా బోనాలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వర్షాలు సంవృద్ధిగా కురవాలని కోరుకుంటూ బోధన్ మండలం బర్దిపూర్ గ్రామంలో మంగళవారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ప్రజలందరూ సుఖశాంతులతో పాడిపంటలతో కలకాలం చల్లగా ఉండాలని కోరుకుంటూ గ్రామ దేవతలకి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భగా ఉదయం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయా నికి వచ్చి అమ్మవారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## అర్హులకి డబుల్ బెడ్రూమ్ లు పంపిణీ చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ లనువెంటనే పంపిణీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.నిర్మించిన ఇళ్లను ఇవ్వకుండా నిరుపయోగంగా వదిలేయడంతో పూర్తిగా శిథిలావస్థలోకి చేరే అవకాశం ఉందని వెంటనే పట్టణంలో నివసించే నిరుపేదలకు ఆ ఇండ్లను కేటాయించాలని మంగళవారం బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు.కోట్ల రూపాయలు వెచ్చించి సుమారు 446 ఇండ్లు శిథిలావస్థలో కి వెళ్ళే ప్రమాదం ఉందన్నారు.పేద ప్రజలు నిర్మించుకున్న డబుల్ బెడ్రూమ్ లు రెండో విడత బిల్లులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని,వారికి రావలసిన రెండో విడత హౌసింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రామ కృష్ణ,కార్మిక విభాగం అధ్యక్షులు నాగుల రవిశంకర్ గౌడ్,యువజన నాయకులు జక్కు సంజు పాటిల్ పాల్గొన్నారు.

## వేములకొండలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

### గ్రామ శాఖ ఆధ్వర్యంలో.



టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ జూలై 30.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో వచ్చిన ఈ చెక్కులను గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం.జిల్లా నాయకులు నీరజ రెడ్డి మేడం. మండల నాయకులు రసూల్. పులి పలుపుల రాములు గౌడ్ . గ్రామ శాఖ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## సిపిఎం సీనియర్ నాయకులు ఈదయ్య మృతి



టైమ్స్ ఆఫ్ వార్త కోదాడ మోతె

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పేరెల్లి ఈదయ్య(75) మంగళవారం అనారోగ్యంతో మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలో మృతి చెందారు, ఆయన మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు సందర్శించి అరుణ పతాకాన్ని కప్పి నివాళి అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరెల్లి ఈదయ్య సిపిఎం పార్టీ నిర్వహించే అనేక పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని అన్నారు .రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. గ్రామంలో పార్టీకి ఎన్ని ఆటంకాలు వచ్చినా కడవరకు ఎత్తిన ఎర్రజెండాను వీడకుండా నీతిగా,నిజాయితీగా పని చేశారని చెప్పారు.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సిపిఎం పార్టీ గెలుపు కోసం వృద్ధాప్యంలో కూడా ఇల్లు ఇల్లు తిరిగి సిపిఎం పార్టీకి ఓట్లు వేయించారని అన్నారు. ఇటీవల బురకచర్ల గ్రామంలో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కు హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు.పేరెల్లి ఈదయ్య ఆశ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి,సిపిఎం గ్రామ కార్యదర్శి కొండ భాస్కర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ,కొండ రాములు, సిపిఎం పార్టీ సభ్యులు వాడగల సామ్రాజ్యం, రామ్మూర్తి, అచ్చాలు, సాలమ్మ, ఈదమ్మ బుజ్జయ్య , గుగులోతు కృష్ణతదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేసిన బిజెపిని వ్యతిరేకించాలి

### తమ్మినేని వీరభద్రం (సిపిఎం రాష్ట్ర కార్యదర్శి).

టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ జూలై 30.




ఈ మధ్యకాలంలో పార్లమెంటులో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసిందని దీనిపై ప్రజలు బిజెపిని వ్యతిరేకించాలని, కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కర్ణాటక తమిళనాడు కేరళకు అన్యాయం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ జిల్లా ప్లీనరీ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిర్మల సీతారామన్ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేశారని, తెలంగాణకు అన్యాయం చేసిన బిజెపి సంబంధించిన ఎంపీలు కనీసం నోరు మెదపకుండా ఉన్నారని, రాష్ట్ర ప్రజలకు బిజెపి ఎంపీలు బడ్జెట్ విషయంలో సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేసిందని బిజెపిని నిలదీయాలని, ఒత్తిడి పెంచాలని వారు అన్నారు. బిజెపిపై చేసే పోరాటంలో కాంగ్రెస్ ముందుండి పోరాడాలని వారు పిలుపునిచ్చారు. బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేసే న్యాయబద్ధమైన విషయాల్లో సహకరిస్తామని వారు అన్నారు.సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో మరియు దేశవ్యాప్తంగా పెరుగుతున్న బిజెపి ప్రమాదాన్ని ఎదిరించడంలో ప్రగతిశీల శక్తులు ఐక్యం కావాలని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు గత బిఆర్ఎస్ పాలనలో అనేక ఇబ్బందులు పడ్డారని ప్రజా ఉద్యమాలు చేస్తున్న తరుణంలో సిపిఎం కార్యకర్తలు కదిలి ప్రజా పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిధులు కేటాయించకుండా ఉత్తుత్తి మాటలు మాట్లాడితే ఉ పయోగం లేదని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు ఇప్పుడు కాంగ్రెస్ కూడా మాటలకే పరిమితమై ప్రజలను అయోమయంలో పడేస్తున్నారని నూతన రేషన్ కార్డుల పై వెంటనే జీవో విడుదల చేయాలని వారు అన్నారు. పేద ప్రజలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యమాలను అరిస్తూ నిర్బంధాలను ప్రయోగిస్తుందని గత బిఆర్ఎస్ విధానాలను కాంగ్రెస్ అనుసరిస్తే పోరాటాలు తప్ప మరొకటి లేదని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిరిపంగి స్వామి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గంగాదేవి సైదులు, బొల్లు యాదగిరి, ఎండి పాషా, బండారు నరసింహ, దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాస చారి, బూరుగు కృష్ణారెడ్డి, మద్దెపురం రాజు, గుండు వెంకటనర్సు, గడ్డం వెంకటేష్, అవ్వరు రామేశ్వరి, రాచకొండ రాములమ్మ, మండల కార్యదర్శులు ధూపటి వెంకటేష్, గాడి శ్రీనివాస్, బురు అనిల్, వేముల భిక్షం, మండల నాయకులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, చీరిక శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం, కవుడే సురేష్, గర్దాసు నరసింహ, కందాడి సత్తిరెడ్డి, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత రైతు రుణమాఫీ సంబరాలు...

### రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



రాష్ట్రంలో ఇప్పుడు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అసెంబ్లీ ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణ మాఫీ చేసి హామీ నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీసీసీ డెలిగేట్ గంగాశంకర్ కొనియాడారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతూ బాణా సంచా కాల్చి, మిటాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా గంగాశంకర్ మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగారింటిలో భాగంగా రైతులకు రుణమాఫీ అమలు చేస్తుందన్నారు.మొదటి విడతలో రూ.1 లక్ష రెండో విడతలేవ్ రూ.1.5 లక్షలు మూడో విడతలో మొత్తం 2 లక్షల రూపాయలు అమలు చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడానికి మరిన్ని సంక్షేమ పథకాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.రైతులు ఎటువంటి అపోహలకు గురి కావద్దన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతులు ,ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, పట్టణ అధ్యక్షులు పాషా మొయినుద్దీన్, మాజీ సర్పంచ్, మండలం అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు హరికాంత్ చారి, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్ చిన్న, కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హక్కులు అడిగితే అరెస్టుల సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె హక్కులు అడిగితే అరెస్టులు చేయడం ఏమిటని సి ఐ టి యు మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది కి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీకి బయలుదేరిన గ్రామపంచాయతీ సిబ్బందిని అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడం సరికాదని అన్నారు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు గత కొంతకాలంగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం మూలంగా కార్మికులు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. చలో అసెంబ్లీకి మండలకేంద్రం నుండి హైదరాబాదు బయలుదేరుతున్న గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చిట్యాల రవిచంద్ర,మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బొమ్మగాని వెంకటేష్ లను అరెస్టు చేశారనిప్రభుత్వం తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సామాజిక సేవలో 'పెన్' జర్నలిస్టులు...





### పలుగు పార పట్టి గుంతలను పూడ్చిన వైనం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వాళ్లంతా అపర కుబేరులు కాదు.లక్షల జీతాలు వచ్చే ఉద్యోగాల్లో లేరు.పెద్దల తోడ్పాటు అంతకన్నా లేదు.వారు సామాజిక సమస్యలపై కలంతో స్పందించడమే కాదు.తాముసైతం సామాజిక సేవలో పాలుపంచు కొంటామంటూ నిరూపిస్తున్నారు. ఎడపల్లి మండల జర్నలిస్టులు. సామాజిక సేవ చేయడానికి అధికారం,పదవి అక్కర్లేదని స్పందించే గుణం ఉంటే చాలు అని నిరూపిస్తున్నారు.సొంత లాభం కొంత మానుకొని సేవలు చేస్తూ.సమాజానికి ఎలా సాయపడవచ్చో చేసి చూపిస్తున్నారు.సమాజంలో సమస్యలపై అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించాల్సి ఉండగా వారినుండి సరైన స్పందన లేకపోవడంతో ఏకంగా జర్నలిస్టులే రంగంలోకి దిగారు.వర్షాకాలం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ గుంతలమయంగా మారుతాయి. దీనిని సరిదిద్దాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులపై ఉంటుంది.వీటిని అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్ళాల్సిన బాధ్యత జర్నలిస్టులది. అయితే గుంతల రోడ్లపై వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్న కథనాలను జర్నలిస్టులు రాస్తే స్పందించే నాథుడు లేకుండా పోయారు.దీంతో జర్నలిస్టులే వర్కర్లుగా మారి రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చారు.ఇటీవల కురిసిన వర్షాలకు ఎడపల్లి మండలంలోని అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై రోడ్లన్నీ ధ్వంసమై గుంతలమయంగా మారింది.ఈ గుంతల్లో పడి అనేక మంది వాహనదారులు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రులపాలయ్యారు.దీనిపై మండల జర్నలిస్టులు ఎన్నో కథనాలు రాసినప్పటికీ సంబంధిత అధికారుల స్పందన లేకుండా పోయింది.దీంతో మంగళవారం ఎడపల్లి మండల జర్నలిస్టులు పలుగు,పార పట్టి రోడ్లపై గుంతలను మొరంతో పూడ్చారు.తమ కలంతో సామాజిక సమస్యలను అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావడమే కాదని సమస్యల పరిష్కారానికి తాము సైతం ముందుంటాం అంటూ నినందిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల జర్నలిస్టులు నీల నాగరాజు,కంజర్ ఓంప్రకాశ్,గట్టు శ్రీనివాస్,శేఖర్ గౌడ్,అశోక్,గంగాధర్, తదితరులు ఉన్నారు.

## వాన వస్తే వరద ఎస్సీ కాలనీ లో బురద

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె వాన వస్తె వరద ఎస్సీ కాలనీ లో బురద తో కాలని వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఇటీవల వరస గా వస్తున్న వానలతో వీధులన్నీ నీటి నిల్వలతో నిండు కుండాల మారి నడవటం ఇబ్బంది గా ఉన్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామ పంచాయితీ అధికారి కి పలుమార్లు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదన్నారు గ్రామానికి నీటి సరఫరా చేసే మంచి నీటి బోరు లోకి వరద నీరు చేరి కలుషితం అవుతున్నాయని కలుషితమైన నీటిని త్రాగటం వలన వాంతులు విరేచనాలు అవుతాయని అతిసారం బారిన పడక ముందే జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు మురుగు నీటి నిల్వల తో దోమలు ఈగలు పెరిగి డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధుల కు గురై దవాఖాన ల పాలు కావడం కంటే ముందు జాగ్రత్తలు పాటిస్తే జరిగే పరిణామాలు ఆపివేయవచ్చునని పలువురు ఆవేదన



చెందుతున్నారు తక్షణమే మండల ప్రత్యేక అధికారి స్పందించి చర్యలు చేపట్టాలని కాలని వాసులు వేడుకుంటున్నారు.

TIMES OF VARTHA (31-07-24)MA_times of varha main (13-2).qxd 7/31/2024 6:28 AM Page 3





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 31-07-2024



# పండుగ వాతావరణంలో రైతు రుణమాఫీ మలివిడత నిధుల విడుదల

**సచివాలయం నుంచి ఇతర మంత్రులతో కలిసి రుణమాఫీ విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**ఐడిఓసిలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తోపాటు వీక్షించిన నాయకులు, అధికారులు**

**రుణమాఫీతో అర్హులైన ప్రతి రైతుకు ప్రయోజనం చేకూరాలని కలెక్టర్ సూచన**





టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ – 2024 మలివిడత నిధుల విడుదల కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయం ఆవరణ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి రుణమాఫీ నిధులను విడుదల చేయగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లోని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షతన లబ్దిదారులైన రైతులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, బ్యాంకర్లు, సహకార సంఘాల చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్య క్రమాన్ని వీక్షించి, ముఖ్యమంత్రి సందేశాన్ని తిలకించారు. జిల్లాలోని 31 రైతు వేదికలలోనూ రుణమాఫీ మలివిడత నిధుల విడుదల కార్యక్రమం కొనసాగగా, ఎక్కడికక్కడ రైతులు ఉత్సాహంగా పాల్గొని తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తూ, సంబురాలు జరుపుకున్నారు. ఒకే పంటకాలంలో రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చవాన్, పాపయ్య, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## హామీల అమలడిగితే అరెస్టులా..?

**ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్**




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఎస్.ఎస్.ఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఇచ్చిన చలో హైదరాబాద్ పిలుపును ప్రభుత్వం అరెస్టులతో అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు కనీస వేతనాలను వెంటనే అమలు చేస్తామని, ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, ప్రజాస్వామ్యయుతంగా నిరసన వ్యక్తం చేయాలని భావించిన సిబ్బందిని ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేయడం, హైదరాబాదులో ధర్నాస్థలికి వెళ్లకముందే అరెస్టులు చేసి, మహిళలని చూడకుండా హైదరాబాద్ లోని సుదూర ప్రాంతాల పోలీస్ స్టేషన్లకు తరలించడం దారుణమన్నారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలు ప్రక్రియను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐ.ఎఫ్.టీ.యు జిల్లా అధ్యక్షుడు ఎం. ముత్తెన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, జిల్లా నాయకులు బి. లింగం పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ జి. బాబురావు జన్మదినం సందర్భంగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాదు నగరంలోని రైల్వేస్టేషన్, బస్టాండ్, గోల్ హన్మాన్ తదితర ప్రాంతాల్లో లయన్స్ సభ్యులు బోజన పొట్లాలను పంపిణీ చేశారు. ప్రతీ సంవత్సరం డాక్టర్ బాబురావు జన్మదిన సందర్భంగా జూలై 30న అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అబ్బాయి లింబాద్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి రవీందర్ గుప్త, కోశాధికారి రాఘవేంద్ర బాబు, ప్రోగ్రామ్ చైర్మెన్ ఇరుమల శివలింగం, పూర్వాధ్యక్షులు బి. గురుప్రసాద్, కరిపె రవీందర్, టి. సత్యనారాయణ, గర్దాస్ శంకర్, ఉపాధ్యక్షుడు మచ్చ రవి పాల్గొన్నారు.

# కులగణన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రికి బహిరంగలేఖ విడుదల**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–



రాష్ట్ర ప్రభుత్వం కుల గణన నిర్వహించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ లో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన బీసీ డిక్లేషన్ సభలో రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే నాలుగు నెలల్లో బీసీ కుల గణన చేపట్టి, స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచి, వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తామని, తమ మ్యానిఫెస్టోలో పొందుపరిచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఆరు నెలలు కావస్తున్న బీసీ కుల గణనపై, స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై దాటవేత ధోరణి అవలంబిస్తుందని, దీనిని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా మొదటగా బీసీ కుల గణనను చేపట్టిన తర్వాతేనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా బీసీ రిజర్వేషన్లు పెంచాలని ఉద్యమాలను నడుస్తున్న నేపథ్యంలో బీసీల ఆకాంక్షను, న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించి, బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట సమితి నాయకులు శ్రీపతి రాములు, శాఖపురి భీమ్ సేన్, పంపరి వేణుగోపాల్, కీర్తి బిక్షపతి, అక్కల రమేష్, బండా సతీష్, ఆరందుల రాజేష్, పెండ్లి రాములు, కొత్తకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాప్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–



సింగరేణి ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో కార్మికులు అనేక సమస్యలుగా సతమతమవుతున్నారని,వర్క్ షాప్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ శర్మ, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు వర్క్ షాప్ సమస్యలపై యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి,అనంతరం వర్క్ షాప్ ఎస్ఈ నాగరాజు నాయక్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ,వర్క్ షాప్ లో అదనపు పనులతో కార్మికులకు పని భారం పెరిగిందన్నారు.మ్యాన్ పవర్ పెరిగిన గతంలో కరోనా కాలంలో తగ్గించిన ప్లేడే లు నామ్స్ ప్రకారమే రాస్తున్నారని, దానిని సవరించి,ప్లేడేలు పెంచాలన్నారు. ఏరియా వర్క్ షాప్ నుండి సుమారు 20 కిలోమీటర్ల పరిధిలో కల అవుట్ డోర్ పనులు నిర్వహిస్తున్న సిబ్బందికి పని స్థలాలు పంపించడానికి మ్యాన్ పవర్ ట్రాన్స్ పోర్ట్ వాహనాలు లేక లారీలలో మెటీరియల్ తోపాటు పంపాల్సి వస్తుందని,ఇది ప్రమాదకరమైనదని తెలిపారు. ప్రమాదకరమైన దీనిని గమనించి, యాజమాన్యం మ్యాన్ పవర్ ట్రాన్స్ పోర్టేషన్ కొరకు ప్రత్యేక వాహనాలు మంజూరు చేసి, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, వర్క్ షాప్ పిట్, సేఫ్టీ కమిటీ సభ్యులు పారుపల్లి రాజేశం, ఈ రాజేశ్వరరావు, మాస్క్ భూమయ్య, కన్నం వేణు, కొండు వెంకటేష్, వర్మ ఇన్స్పెక్టర్ తోట వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ పాఠశాలలో “తిథి” భోజనం ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ విద్యా విభాగం

రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు సిర్పూర్ ఉన్నత పాఠశాలలో “తిథి” భోజనం విద్యార్థులకు మంగళవారం నాడు అందించినట్లు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని సమాజ భాగస్వామ్యంతో అందించాలనే ప్రభుత్వ పిలుపును అనుసరించి ఈ తిథి భోజనం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ భోజనం కింద, గట్టిపప్పు, కూర, సాంబారు, స్వీటును పిల్లలకు పెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిటిసి రఘు, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ విజయ, ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, వందన, అక్బర్ బాషా, లలిత పాల్గొన్నారు.

## పశువులు వీధిలో సంచరిస్తే చట్టరీత్యా చర్యలు

**పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–



పశువుల యజమానులు పగలు, రాత్రి మెయిన్ రోడ్డు పై, పట్టణంలోని వీధులలో సంచరిస్తున్న వారి వారి పశువులను వారి ఇళ్లల్లో కట్టి వేసుకోవాలని, లేనియెడల బంజరు దొడ్లు, గోశాల లో వేయించడంతో పాటు పశువుల యజ మానులపై చట్ట పరమైన చర్యలు తీసుకో బడతాయని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెయిన్ రోడ్, సిగ్నల్ పాయింట్, పట్టణ వీధులలో తోపాటు అందుగులపేట, బురద గూడెం దగ్గర హైవే ప్రధాన రహదారి పై నిత్యం ఆవులు, ఎద్దులు రోడ్లపైనే ఉంటున్నాయని తెలిపారు. ఈ పశువుల వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్ల పైన పశువులు ఉండటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రధాన రోడ్డుపై పశువులు నిద్రించేటప్పుడు ఇప్పటికే కొన్ని రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాలు సైతం కలవన్నారు. ఆవుల, ఎద్దుల యజమానులు వాటిని తమ తమ ఇండ్లలో కట్టి వేసుకోవాలని సూచించారు. లేని పక్షంలో మున్సిపల్ అధికారుల సహకారంతో గోశాల లేదా బంజరు దొడ్డిలో పశువులను వేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఈ పశువుల ఏదైనా ప్రమాదం జరిగితే, పశువుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## అక్రమ అరెస్టులను విడనాడాలి

**బైండ్ ఓవర్ల పేరుతో కార్మికులపై వేధింపులను ఆపాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్.**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్

అనవసర విషయాల పై, సంబంధం లేని కార్యక్రమాల పైన పై పేర్లు వచ్చినాయి అనే పేరుతో వివిధ రంగాల కార్మికులను, ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తూ బైండోవర్ల పేరుతో నిర్బంధించటాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు విమర్శించారు. ఒకవైపు ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీ ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించవచ్చని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ నిరసన కార్యక్రమాలను తెలియజేయాలని అందుకొరకు ధర్నా చౌక్ ను ప్రారంభిస్తున్నట్లు చెప్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం దానికి విరుద్ధంగా నిరసన కార్యక్రమాలను అడ్డుకోవడం కోసం తమ అభిప్రాయాలను వెల్లడించకుండా అంచి వేసే పద్ధతుల్లో ముందస్తు బైండోవర్ల పేరుతో అక్రమ అరెస్టులను జిల్లా పోలీసులు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇది సరైన పద్ధతి కాదని, ఏ సంబంధం లేని కార్యక్రమాలలో పాల్గొనని మున్సిపల్ ఆటో డ్రైవర్లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్వహించడాన్ని నిరసిస్తూ పోలీస్ ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట మున్సిపల్ కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ముకుల విధులకు ఆటంకం కల్పించకూడదని కోరారు. మున్సిపల్ కార్మికులతో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, సిపిఎం జిల్లా కార్యదర్శి అయిన మహేష్ బాబు అనే తనను బైండోవర్ చేస్తున్నట్లు పోలీసులు గృహనిర్బంధం చేయటాన్ని ఖండించారు.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు భూపతి, ఏకనాథ్, మోహన్, సంతోష్ గౌడ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పి డి ఎస్ యు, పి వై ఎల్ పిలుపు**




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల వనమాల సత్యం విద్యార్థులకు, యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో నీలం రామచంద్రయ్య భవన్ లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో విద్యారంగాన్ని గాడిలో పెట్టేందుకు కనీసం 15% నిధుల కేటాయిస్తామని చెప్పి రాష్ట్ర బడ్జెట్ లో 7.3 శాతం నిధులు మాత్రమే కేటాయించారని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ఉద్యోగాల ఖాళీలపై అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేయాలని,విద్యాశాఖకు మంత్రిని నియమించాలని, విసి లను నియమించాలని, రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అంటువ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు బండమీద నర్సయ్య, సహాయ కార్యదర్శి తంకడి భాస్కర్, నగర నాయకులు నిఖిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (31-07-24)MA_times of varha main (13-2).qxd 7/31/2024 6:28 AM Page 4



## పెన్షనర్ల అక్రమ నిర్బంధాన్ని నిరసించండి



**రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో జూలై 30వ తేదీ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన నిరసన మౌన దీక్ష కార్యక్రమంలో పాల్గొనకుండా పోలీసులు అర్ధరాత్రి నోటీసులు జారీ చేసి నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్లో అక్రమంగా నిరోధించటం సరైంది కాదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజాంబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూదం మదన్మోహన్, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు శిర్ప హనుమాన్లు, ప్రధాన కార్యదర్శి ఎస్. ప్రసాద్, కోశాధికారి రాధాకృష్ణ తీవ్రంగా ఖండించారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్రావు, గౌరవాధ్యక్షుడు శాస్త్రుల దత్తాత్రేయరావు, కోశాధికారి ఈవిల్ నారాయణ తదితరు లను నిరసన దీక్షలో పాల్గొనకుండా నిజాంబాద్ నాలుగవ టౌన్ లో నిరోధించటం, మధ్యాహ్నం వరకు స్టేషన్లో కూర్చోబెట్టటం సరైనది కాదని వారన్నారు. పెండింగ్ లోనున్న నాలుగు డీఏ లను విడుదల చేయాలని, నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రవేటు ఆసుపత్రులలో అమలు చేయాలని, 30%తో పీ. ఆర్. సి. అమలు చేయాలని తదితర డిమాండ్లతో నిరసన దీక్షను చేపట్టామన్నారు.

## బడ్జెట్లో బీసీ డిక్లరేషన్ అమలుకు రూ.50 వేల కోట్లు కేటాయించాలి

**బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో**

**కలెక్టరేట్ ముందు నిరసన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బీసీ డిక్లరేషన్ అమలుకు 50 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన చేపట్టి జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు మెమోరాండం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ద్వారా ఎటువంటి స్పందన లేకపోవడం, అంతేకాకుండా రూ.2.96 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు కేవలం రూ.9,200 కోట్లు మాత్రమే కేటాయించడం, రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలను మోసం చేయడమే అవుతుందని నాయకులు అన్నారు. వెంటనే బడ్జెట్లో బీసీ డిక్లరేషన్ అమలుకు అవసరమైన 50 వేల కోట్ల రూపాయలు కేటాయించి ఖర్చు చేయాల్సిందిగా కోరారు. అంతే కాకుండా ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ప్రాతినిధ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు. కార్యక్రమానికి జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షుడు యమద్రి భాస్కర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతన్కర్ లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఇప్పకాయల కిషోర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరి నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదగిరి, మాస్టర్ శంకర్, రచ్చ సుదర్శన్, కార్యదర్శి సురేష్ బాబు, కార్పొరేటర్స్ మెట్టు విజయ్, పంచారెడ్డి ప్రవళిక, ఆర్మూర్ అసెంబ్లీ ఓబీసీ నాయకులు వినోద్, సంతోష్, కృష్ణ గౌడ్, రూరల్ అసంబ్లీ ఓబీసీ నాయకులు అప్కారి రాజన్న, ఓబీసీ జిల్లా నాయకులు శీల శ్రీనివాస్ చందుపట్ల శ్రీనివాస్, మండల అధ్యక్షులు మరెడ్డి సురేష్, పట్టేవార్ మారుతీ, నాడిశారం మల్లయ్య, బోబిలి రమేష్, హరిప్రసాద్ చారి, ఐటీ సెల్ రాజకుమార్, రాజు ప్రసాద్, బిజెపి జిల్లా నాయకులు శివ ప్రసాద, సంతోష్, ప్రతాప్, సాయినాథ్ పాల్గొన్నారు.

## త్రాగుడుకు బానిసై యువకుని ఆత్మహత్య...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో ఓ యువకుడు త్రాగుడుకు బానిసై,భార్య వెళ్ళిపోయిందని మానసిక వ్యధ చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కుర్నాపల్లి గ్రామానికి చెందిన మామిడి చిన్న సాయిలు (36) అనే యువకుడు గత కొద్ది నెలలుగా త్రాగుడుకు బానిసయ్యడని దీంతో అప్పుల పాలయ్యాడని అంతే కాకుండా భార్యతో గొడవ జరగడంతో దూరంగా ఉంటుందని ఈ క్రమంలో మానసికంగా క్షోభ చెంది సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుని తల్లి మామిడి పోసాని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

## నిజామాబాదు అర్బన్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**సీఎం రేవంత్ రెడ్డి ని కోరిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనముల రేవంత్ రెడ్డిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా వినతి పత్రం ద్వారా కోరారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా అసెంబ్లీలో ముఖ్య మంత్రి ఛాంబర్ లో రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అర్బన్ నియోజకవర్గ సమస్యలు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం పై చర్చించారు. అర్బన్ లో రోడ్స్, డ్రైనేజీ అస్తవ్యస్థంగా ఉన్నాయని, నగరంలో తాగునీటీ సమస్య స్టాంవాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర అంశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీతో చర్చించారు. అదేవిధంగా ఎస్ డి ఎఫ్ ఫండ్ పది కోట్లు వెంటనే విడుదల చేయాలనీ ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు.దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ధన్ పాల్ తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీలో భాగంగా మంగళవారం 1,50,000 వరకు ఉన్న రుణాలను మాఫీ చేసిన సందర్భంగా మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీటీ పంపిణీ చేసి, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ, ఎన్నికల హామీల భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్ లో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంచాల రాజలింగు, ఓదెలు, సంపత్ రావు, కామెర బాలయ్య, మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల భారాన్ని తగ్గించడంలో ఏ ప్రభుత్వం ముందుకు రాకపోవడం వినియోగదారుల రక్షణకు విఘాతమే



**ఇందూరు కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పన్నుల పేరుతో వినియోగదారులపై ఆర్థిక భారాన్ని మోపుతున్న పరిస్థితుల్లో జీఎస్టిని తగ్గించుకోవడం కోసం ఏ ప్రభుత్వాలు ముందుకు రావడంలేదని ఇందూరు కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు పి. అనిల్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో, వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రవేశ పెడుతున్న బడ్జెట్ పై వినియోగదారుల సంఘాలు విశ్లేషణ, విమర్శలకు వెళ్లడం లేదన్నారు. అయితే భారత దేశంలో ఉన్న సుమారు 140 కోట్ల వినియోగదారులను అధిక ధరలతో ప్రభావితం చేస్తున్న ప్రధాన సమస్య పెట్రోల్, డీజిల్ అధిక ధరలు భారత దేశంలో ఒకే పన్ను విధానం జిఎస్టి ను అమలులోకి తెచ్చిన ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తెచ్చి పన్నుల భారాన్ని తగ్గించుకునేందుకు ఏ ప్రభుత్వం ముందుకు రాకపోవడం వినియోగదారుల సంక్షేమం, రక్షణకు తీవ్ర విఘాతమేనని అన్నారు. అందరూ వినియోగదారులే, అన్ని రాజకీయ పార్టీల సభ్యులు వినియోగదారులేనని మరిచి పోవద్దని, కాబట్టి అతి పెద్ద వినియోగదారుల సమస్య అయిన పెట్రోల్, డీజిల్ ధరలపై సెప్టెంబర్ లో జరిగే వినియోగదారుల జాతీయ సమావేశాల్లో తీర్మానం ఆమోదం కొరకు నిజామాబాద్ వినియోగదారుల సంక్షేమ సమితి చర్యలు చేపట్టనున్నదన్నారు. ఈ సమావేశంలో ఇందూర్ కన్స్యూమ్యార్స్ వెల్ఫేర్ సొసైటీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు పెండోట అనిల్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు వర్మ,గైని రత్నయ్య,సంయుక్త కార్యదర్శిలు గడప రవి కుమార్, సాయిరెడ్డి, బానోత్ సందీప్, ప్రవళిక గౌడ్ పాల్గున్నారు.

## త్వరితగతిన పాఠశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

త్వరితగతిన అమ్మ ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులను పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఖాసీం సూచించారు. మంగళవారం ఆయన మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ తో కలిసి మండలంలోని బొక్కలగుట్ట గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎఫర్ట్ సంస్థ వారిచే అవగాహన కార్యక్రమాలు



టైమ్స్ ఆఫ్ వార్త - బొనకల్

జూలై 30 వ తేదీన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎఫర్ట్ సంస్థ చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో మండలంలోని పలు పాఠశాలల్లో పిల్లలకు, కమ్యూనిటీలలో ఉన్న ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జానకీపురం గ్రామంలోని ఉన్నత పాఠశాల యందు మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె హేమ మాలిని మాట్లాడుతూ పిల్లలు అక్రమ రవాణాకు గురికాకుండా తీసుకునే చర్యలను వివరిస్తూ ముఖ్యంగా పిల్లలు అపరిచితులను నమ్మరాదని పిల్లల అక్రమ రవాణాలో మధ్యవర్తులు గురిచేసే ప్రలోభాల గురించి వివరించారు. అలాంటి సందర్భాలు ఎదురైతే తక్షణ సహాయం కోసం పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 100 కి కానీ, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 నెంబర్ కానీ కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీచర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ అక్రమ రవాణా అనేది కేవలం మనుషుల రవాణా మాత్రమే కాకుండా అవయవాల మార్పిడి, బాల బాలికలను బలవంతంగా బాల కార్మికులుగా మార్చడం, వ్యభిచారం లోనికి నెట్టి వేయబడడం, బలవంతంగా క్రిమినల్ యాక్టివిటీలలోకి దింపడం అనగా పిల్లల చేత భిక్షాటన, దొంగతనాలు చేయించడం, డ్రగ్స్ లాంటివి అమ్మకాలు చేయించడం ఇలాంటివన్నీ కూడా అక్రమ రవాణా కిందకే వస్తాయని తెలియజేశారు.ఎఫర్ట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ నరసమ్మ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాకు బాల కార్మికులుగా ఉన్న వారు, తప్పిపోయిన పిల్లలు, ప్రేమ మరియు ఆకర్షణకు త్వరగా గురయ్యే పిల్లలు, వీధుల వెంబడి తిరిగే పిల్లలు, అనాథ కుటుంబాలకు చెందినటువంటి పిల్లలు మరియు ట్రాఫికింగ్ గురించి మరియు సోషల్ మీడియా వాడకంలో సరైన జాగ్రత్తలు తీసుకోవడం తెలియని కుటుంబాలకు చెందిన పిల్లలు ఎక్కువగా ఈ అక్రమ రవాణాకు గురవుతున్నారని తెలిపారు. తమ సంస్థ చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో ఈ నెల 29, 30, 31 తేదీలలో ఈ ప్రపంచ మానవ అక్రమ రవాణాకు సంబంధించి అన్ని గ్రామాలలో ఉన్నటువంటి కమ్యూనిటీ సభ్యులకు అదేవిధంగా యుక్త వయస్సు బాలబాలికల సమూహాలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు యోహాను, కె బేబీ , అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు ,ఆ గ్రామ యాక్టివిటీ లెర్నింగ్ సెంటర్ ఇంచార్జ్ దేవమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉత్తరాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మందమర్రిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ మందమర్రి ఎన్నికల సాధన జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ పోస్ట్ ఆఫీస్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉత్తరాలు పంపించారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ, గత 31 సంవత్సరాలుగా పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు లేక పాలకవర్గం లేకపోవడంతో స్థానిక సంస్థల్లో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఈ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు గుడికందుల రమేష్, పాలమాకుల భీం సేన్, రామంచ తిరుపతి, బుబత్తుల శ్రీనివాస్, మాయ శ్రీనివాస్, ముజాహిద్, సోనాల్ శర్మ పాల్గొన్నారు.

## కలెక్టర్ కి వినతి పత్రం.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని


తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచెయ్యాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ ఖమ్మం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

# కలెక్టరేట్ లో రైతులకు లాంఛనంగా చెక్కుల అందజేత

**రుణమాఫీతో అర్హులైన ప్రతి రైతుకు ప్రయోజనం చేకూరాలి : కలెక్టర్**

**సమస్యలు ఉంటే 7288894554, 7288894557 నెంబర్లకు సంప్రదించాలని సూచన**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



నిజామాబాద్ కలెక్టరేట్ లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు లబ్ధిదారులైన పలువురు రైతులకు రెండవ విడత రుణమాఫీకి సంబంధించిన చెక్కులను లాంఛనంగా అందజేశారు. రైతులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలలో రూ. 31 వేల కోట్లు జమ చేస్తోందని అన్నారు. ఇందులో భాగంగా మొదటి విడతగా ఈ నెల 18న లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయగా, మలివిడతగా ప్రస్తుతం లక్షా 50 వేల రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తూ నిధులు విడుదల చేసిందన్నారు. రుణమాఫీ ద్వారా జిల్లాలో మొదటి విడతలో 44,469 మంది రైతు కుటుంబాలకు రూ. 225 కోట్ల మేర లబ్ధి చేకూర్చగా, మలివిడతలో 22,868 మంది రైతు కుటుంబాలకు రూ. 210 కోట్ల నిధులను వారి ఖాతాలలో ప్రభుత్వం జమ చేసిందని కలెక్టర్ వివరించారు. రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా జరిగేలా అధికార యంత్రాంగం తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. అయినప్పటికీ ఎక్కడైనా క్షేత్రస్థాయిలో రైతులకు రుణమాఫీ విషయంలో ఇబ్బందులు ఉంటే, వాటిని పరిష్కరించేందుకు వీలుగా జిల్లా స్థాయిలో సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఇప్పటికే తొలివిడత మాఫీకి సంబంధించి 517 ఫిర్యాదులను పరిష్కరించామని తెలిపారు. సహాయక కేంద్రాన్ని సంప్రదించేందుకు వీలుపడని రైతులు నేరుగా 7288894557, 7288894554 నెంబర్లకు ఫోన్ చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ సూచించారు. రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు ప్రయోజనం పొందేలా బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు అన్నదాతలకు తోడ్పాటును అందించాలని ఆదేశించారు. ఏ ఒక్క రైతు అసౌకర్యానికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారుల దేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన మలివిడత రుణమాఫీ నిధులను రెండు రోజుల్లోపు రైతుల ఖాతాలలో అందుబాటులో ఉండేలా చూడాలని, వారు తమ అవసరాల కోసం ఆ నిధులను వినియోగించుకునే విధంగా చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. తొలి, మలివిడతలలో రుణమాఫీ పొందిన రైతులందరికీ జిల్లా యంత్రాంగం తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చవాన్, పాపయ్య, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థి తల్లిదండ్రులకు అండగా ఉంటాం...

**ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా...**

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్





అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో గల ఇందూర్ మోడల్ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందూర్ విభాగ్ కన్వీనర్ క్షైరి శశిధర్, జిల్లా కన్వీనర్ దమా సునీల్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి శుక్రవారం సాయంత్రం అదృశ్యమై నాలుగు రోజులు గడుస్తున్నా పాఠశాల నిర్వాహకుల నుండి ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. విద్యార్థి తప్పిపోతే పాఠశాల యాజమాన్యం మాత్రం తమ వ్యక్తిగత పనులమీద తిరుగుతూ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రోజుల్లో విద్యార్థిని కనిపెట్టక పోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు దుర్గా దాస్, రాము, రామ్ చరణ్, శైలేష్, వీరేంద్ర, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ల తప్పు ఉంటేనే కేసు నమోదు చేయాలి

**ఆర్టీసీ డ్రైవర్ల కేసుల పునర్ సమీక్షలో సిపి కల్మేశ్వర్**




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్

ప్రమాదాలు సంభవించిన సందర్భాలలో ఆర్టీసీ డ్రైవర్ల తప్పు ఉంటే మాత్రమే కేసు నమోదు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ స్టేషన్లకు సూచించారు.పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్ల పై గల కేసుల పునర్ సమీక్ష నిర్వహించారు.సమీక్ష కమిషనర్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. వీరితోపాటు ఆర్టీసీ కేసులు గల సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు హాజరై ఆర్టీసీ డ్రైవర్ల పై గల కేసులను సమీక్షించారు.ఇందులో ప్రధానంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు సూచనలు చేస్తూ ఆర్టీసీ డ్రైవర్ తప్పుంటేనే వారిపై కేసులు నమోదు చేయాలని,లేకపోతే ఎట్టి పరిస్థితిలో వారిపై కేసులు నమోదు చేయరాదని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో బి. కోటేశ్వర రావు, డి.సి.పి (అడ్మిన్), టి. నారాయణ ఏ.సి.పి ట్రాఫిక్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కె. జానీరెడ్డి, ఎమ్మార్వో వి. శంకర్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎమ్. సరస్వతి, డిప్యూటీ ఎమ్మార్వో బి. ఎస్. ఆనంద్, నిజామాబాద్ డిపో 1, 2 డిపోల మేనేజర్లు, పి. రవికుమార్, ఆర్మూర్ డిపో మేనేజర్, బోధన్ డిపో మేనేజర్ ఎమ్. శ్రీనివాస్ హాజరయ్యారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో గల పలు సమస్యలను పరిష్కరించాలని గ్రామ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి కోరారు. మండల పంచాయతీ అధికారిగా పదవీ బాధ్యతలు తీసుకున్న రాజ్ కిరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో గ్రామ మాజీ విడిసి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి ఉన్నారు.


## బిక్కనూర్ ఇంచార్జ్ ఎంపీడీవోగా రాజ్ కిరణ్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

భిక్కనూర్ ఇంచార్జ్ ఎంపీడీవో గా రాజ్ కిరణ్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న ఆయనకు ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇంతకుముందు పనిచేసిన ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ దోమకొండ మండలానికి బదిలీ అయ్యారు. రాజ్ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. అందరు సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.


## రెండవ ఆసియా చెక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్లో ఐదు గోల్డ్ మెడల్ ఒక సిల్వర్ మెడల్ సాధించిన తక్కడపల్లి ప్రతిభ



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

పశ్చిమ బెంగాల్ రాజధాని కొల్కత్తా లోని ఖుదీరాం అనుశీలన్ కేంద్రం లో 26 జూలై 2024 నుండి 29 జులై 2024 వరకు జరిగిన 2వ ఆసియా చెస్ బాక్సింగ్ఛాంపియన్ షిప్ లో ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ చెస్ బాక్సింగ్ 2024 లో జరిగిన పోటీల్లో తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహించి సీనియర్ మహిళా విభాగంలో కామారెడ్డి జిల్లా పిట్లం కు చెందిన క్రీడాకారిణి వరల్డ్ చాంపియన్ తక్కడ్ పల్లి ప్రతిభ 5 గోల్డ్ మెడల్స్ 1 సిల్వర్ మెడల్ తో చెస్ బాక్సింగ్ చరిత్రలో ఒకే టోర్నమెంట్ నందు అత్యధిక బంగారు పతకాలు సాధి%శీ%చి రికార్డు సృష్టించారు, సబ్ జూనియర్స్ విభాగం లో బాన్సువాడ కు చెందిన రుషాంక్ రెడ్డి 2 గోల్డ్ మెడల్స్, సీనియర్ పురుషుల విభాగంలో పిట్లం కు చెందిన తక్కడ్పల్లి విజయ్ రాఘవేంద్ర రావు 2 సిల్వర్ మెడల్స్ సాధించారు. టీమ్ తెలంగాణా విజేతలకు వరుస రికార్డుల హోల్డర్, ప్రపంచ చెస్ బాక్సింగ్ చాంపియన్ తెలంగాణ రాష్ట్ర ఏకైక యంగెస్ట్ సర్టిఫైడ్ బాక్సింగ్ కోచ్ , తెలంగాణా రాష్ట్ర మొదటి మహిళా బాక్సింగ్ కోచ్ ప్రతిభ తక్కడ్ పల్లి శిక్షణ ఇచ్చారు..ప్రతిభ తక్కడ్పల్లి కి జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు టోర్నమెంట్ కు స్పాన్సర్షిప్ అందించారు. పోచారం భాస్కర్ రెడ్డి టీమ్ తెలంగాణా కు ట్రావెల్ స్పాన్సర్షిప్ అందించారు. ఇరువురికి ప్రతిభ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదిరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నుగురువార్ గోదావరి దత్తాత్రేయ వారి ఆర్థిక సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి హారతులు ఇచ్చారు. మహిళా భక్తుల చే సామూహిక కుంకుమార్చన, లలిత, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. భజన భక్తి గీతాలు ఆలపించారు. అన్న ప్రసాద వితరణ దాతకు పూలమాల, శాలువా, జ్ఞాపకతో, ఘనంగా సత్కరించారు. అమ్మవారి భక్తులు భారీ సంఖ్యలో హాజరై తీర్థ, ప్రసాద,నైవేద్యాలతోపాటుఅన్నప్రసాదాన్ని స్వీకరించి శ్రీ కోట దుర్గమ్మ కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్ పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళా భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## జేఎన్టీయూ నుంచి డాక్టరేట్ అందుకున్న గొట్టిపర్తి వాసి చందా మహేష్

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామానికి చెందిన చందా ఉప్పలయ్య, మల్లమ్మల కుమారుడు చందా మహేష్ వ్యాయామ విద్యలో జేఎన్టీయూ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. మహేష్ వ్యాయామ విద్యలో "ప్రిడక్షన్ ఆఫ్ ప్లేయింగ్ ఎబిలిటీ ఆఫ్ కబడ్డీ ప్లేయర్ అంత్రప్రోమెట్రిక్ మరియు ఫిజికల్ ఫిట్నెస్ కాంపోనెంట్స్" విభాగంలో చేసిన పరిశోధన గాను డాక్టరేట్ ను అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సునీల్ కుమార్, ప్రొఫెసర్ దిలీప్ కుమార్ ల పర్యవేక్షణలో పరిశోధన చేసినట్లు పేర్కొన్నారు. తన పరిశోధనకు సహకరించిన ప్రొఫెసర్ సునీల్ కుమార్, ప్రొఫెసర్ దిలీప్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మహేష్ కుమార్ ప్రస్తుతం అనురాగ్ యూనివర్సిటీ వ్యాయామ అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. జెఎన్టియు నుంచి డాక్టరేట్ అందుకున్న మహేష్ కుమార్ ను అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, సెక్రటరీ నీలిమ, యూనివర్సిటీ డీన్ మరియు ఆచార్యులు సహాయ ఆచార్యులు అభినందించారు. ఈ మేరకు గ్రామస్థాయి నుండి అంచెలంచలుగా ఎదిగి జేఎన్టీయూ నుండి డాక్టరేట్ రావడం పట్ల మండలానికి చెందిన పలువురు విద్యావేత్తలు, ఆయనను అభినందించారు.

## జూనియర్ ఛాంబర్ ఇందూరుకు అవార్డులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

జూనియర్ ఛాంబర్ ఇది వరకు అవార్డుల పంట పండింది. సికింద్రాబాద్ లో నిర్వహించిన "కల్కి మిడ్కాన్" అవార్డుల కార్యక్రమంలో జి సి ఐ ఇంధుర్ వివిధ విభాగాలలో 11 అవార్డ్స్ కైవసం చేసుకుంది. రీజియన్ సీ, జోన్ ఉపాధ్యక్షుడు హరి కోయల్కర్ ఈ అవార్డులను అందచేశారు. అవార్డ్స్ ఉత్తమ కమ్యూనిటీ డెవలప్మెంట్, ఉత్తమ అధ్యక్షుడు మనోజ్ కుమార్, ఉత్తమ క్లబ్, ఉత్తమ జోన్ అధికారి నయన్ జిల్కార్, ఉత్తమ సభుడు, ఉత్తమ రిపోర్టింగ్, ఉత్తమ సాయక పూర్వ అధ్యక్షుడు విజయనంద్, ఉత్తమ ఇంపాక్ట్ 2030, స్పెషల్ ప్రాజెక్ట్స్, తదితర అవార్డ్స్ దక్కాయి. ఈ కార్యక్రమంలో జి సి ఐ ఇంధురు అధ్యక్షుడు కంచీపురం మనోజ్ కుమార్, జోన్ అధికారి నయన్ జిల్కార్, పూర్వ అధ్యక్షులు విజయానంద్, లావణ్య, సభ్యులు నిపుణ్, జైపాల్ పాల్గొన్నారు. అవార్డులు రావడానికి సహకరించిన పూర్వ అధ్యక్షులకు, సభ్యులకు అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు

## కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

రైతులకు రెండవ విడత రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చిత్ర పటాలకు మంగళవారం పాలాభిషేకం చేసిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు .అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం (సీ.ఎం.ఆర్.ఎఫ్) క్రింద బాన్సువాడ నియోజకవర్గంలోని 187మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను పోచారం పంపిణీ చేసారు. బాన్సువాడ పట్టణంలోని పోచారం నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ తో పాటు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (31-07-24)MA_times of varha main (13-2).qxd 7/31/2024 6:28 AM Page 6



# మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి .

టైమ్స్ అఫ్ వార్త చింతకాని




రైతులకు రెండో విడత లో భాగంగా అసెంబ్లీ ప్రాంగణంలో వీడియో కాన్ఫిడెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు,లక్షన్నర రూపాయల లబ్ధిదారుల లిస్ట్ తో పాటు కొంతమంది రైతులకు చెక్కులు అందజేస్తున్నా సందర్భంగా చింతకాని రైతు వేదిక నందు హర్షద్వానల్లతో,చప్పట్లు తో మారు మోగిన చింతకాని రైతు వేదిక.పండగ సంబరాలలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క చిత్రపటాలకి పాలాభిషేకం.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి మాట్లాడుతూ రైతు డిక్లరేషన్ రాహుల్ గాంధీ విధంగా రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే మా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరావు తెలిపారు. మండల పరిధిలో రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన రుణమాఫీ పండగ సంబరాలలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట తూచా తప్పకుండా రెండు లక్షల రుణమాఫీకి కసురత్తులు చేసి ఈరోజు లక్షన్నర లోపు రుణాలని ఒకే తప్పులి మాఫీ చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణం మాఫీ చేయడానికి అనేక షరతులను పెట్టి రైతులుకు ఆశ చూపి ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పోయిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు లేకుండా ఉన్నా సరే రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం నిధులు సమకూర్చి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం అంటే ఏదైనా ఉంటే అది మా కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు.మొదటి విడతలు లక్ష లోపు ఉన్న రుణాలను మాఫీ చేసి, ఈరోజు లక్షన్నర రూపాయలు ఉన్న వారికీ రుణమాఫీ చేసిందని తెలిపారు. లక్షన్నర పైబడి 2 లక్షల లోపు ఉన్న రైతంగానికి మొత్తం పూర్తిగా రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మాఫీ కూడా ఆగస్టు నెల15 వరకు పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రైతు రుణమాఫీ ప్రకటించడంతో రైతాంగం మొత్తం మిఠాయిలు తినిపించుకుంట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో చింతకాని మండలం ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు,నన్నక శ్రీనివాసరావు, చింతకాని సొసైటీ అధ్యక్షులుకొండపల్లి శేఖర్ రెడ్డి, నాగులవంచ సొసైటీ డైరెక్టర్ నల్లమోతు శేషగిరిరావు, ఎంపీటీసీలు బొర్రా ప్రసాద్, ఓర్సు వీరభద్రం,మాజీ సర్పంచులు నారపోగు కొండలరావు,అబ్దుల్ నభి, గ్రామ శాఖ అధ్యక్షులు కంచం కోటేశ్వరావు,ఎస్.కె అబ్దుల్ మజీద్, పరచగాని వెంకట్ రాములు,నాయకులు మండల ఉపాధ్యక్షులు బొల్లికొండ రామారావు,మరి ఇది రామకృష్ణ, మద్దిని నాగేశ్వరరావు, బండి వీరయ్య,ఆళ్ల శ్రీనివాసరావు సొసైటీ డైరెక్టర్, కంచుమూర్తి నరేష్,ఎస్.కె కాసిం, కూరపాటి రాము,రైతులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత




టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ జూలై 30.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న వారు.ఓబీసీ మండల అధ్యక్షులు చిలకమ్రి కనకచారికి 15వేల చెక్కు మాజీ సర్పంచ్ గొడుగులత కు 5000 కొండపర్తి సత్యనారాయణ 60000 రచ్చ పరమేశ 25 వేలు మన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఈరోజు వారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బందారు నరసింహారెడ్డి మాజీ సర్పంచులు జింకల దానయ్య పలేపాక చెమ్మయ్య చేతుల మీదుగా వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షులు చిలకమ్రి కనకాచారి సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మత్స్య కార్మిక సహకార సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బండి రవికుమార్ పాల సంఘం చైర్మన్ రెబ్బస్ సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి సంతోష్ కుమార్ కోయిగూడ మధు మీసాల మత్స్యగిరి బత్తిని వెంకటేష్ మ్రి నాగరాజు నిమ్మల రవి బైకని మల్లేశం భోగారం ఎల్లయ్య ఫజల్ రచ్చ పరమేష్ కొండపర్తి సత్యనారాయణ గొడుగులత యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నసుల్లాబాద్ మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

రెండవ విడత రుణమాఫీ చేసిన సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, మినిస్టర్లు తుమ్మల నాగేశ్వరరావు కి, జూపల్లి కృష్ణారావు కి, మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ల చిత్రపటాలకు మంగళవారం పాలా అభిషేకం చేసి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పిన నస్రుల్లాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ హారిగ్ సాయిలు , గ్రామ అధ్యక్షులు అయినాల లింగం , మాజీ సర్పంచ్ శాంతయ్య ,డైరెక్టర్ లక్ష్మణ్ , మాజీ వార్డ్ మెంబర్ గూడెం రవికుమార్ తో పాటు తదితరులు, పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో ఉన్నటువంటి పద్మశాలి చేనేత పథకాలను కొనసాగించాలి

## సంస్థాన్ నారాయణపూర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్ నేత

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి భువనగిరి



గత ప్రభుత్వంలో చేనేత కార్మికులకు అందిన చేనేత పథకాలను తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం యధావిధిగా కొనసాగించాలని సంస్థాన్ నారాయణపురం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గజం శ్రావణ్ కుమార్ నేత ప్రభుత్వాన్ని కోరారు.చేనేత త్రిఫ్ట్ పెండింగ్ అమౌంట్, చేనేత బీమా,నూలు సబ్సిడీ,చేనేత చేనేత మిత్ర,జియో టాగ్ కలిగినా ప్రతి ఒక్కర్కి నెలకు 3000 ప్రభుత్వం నుండి అందేవిదంగా జియో టాగ్ నంబర్ లేని వాళ్ళకి తక్షణమే కొత్తవి వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.ప్రభుత్వం చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

# బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బి ర్కూరుమండలకేంద్రం ,బాన్సువాడ పట్టణంలోని కటిక సంఘం బోనాల పండుగలలో పాల్గొన్న మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు .ఈ బోనాల ఉత్సవాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు. తదితరులు, పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని సభ్యులు ఏర్పాటు చేశారు.ఈ మేరకు లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ...లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్స్ క్లబ్ సభ్యుడైన డాక్టర్ ఘట్టమనేని బాబురావు 68వ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పేద ప్రజలకు ఒకరోజు అయినా కడుపునిండా అన్నం పెట్టాలని దృక్పథంతో ఈఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఎడపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వైద్యశిబిరాలు చేపట్టి పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్, సెక్రటరీ రాకేష్ వర్మ ,కోశాధికారి గంగారెడ్డి, డిసి లయన్ మెర్సీ, పుష్పలత, శంకర్,కాశీనాథ్ ,సూర్యనారాయణ, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# ప్రమాదబాదిలకు మెరుగైన వైద్యం అందించాలి.

## ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పివిఆర్.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.





ప్రమాద బాదితులకు మరుగైన వైద్యం అందించాలని, ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, వెల్నెస్ హాస్పిటల్ డాక్టర్లకు వైద్య బృందానికి తెలియజేశారు.మాక్లూర్ మండల రామస్వామీ క్యాంప్ (జ్యోతినగర్) కు చెందిన,అరుణ్, దీప అనే దంపతులు, డిఎస్ సి ఎగ్జామ్ వ్రాయటానికి కారు తీసుకొని, వారి కుమారులు రితీష్, మహిల తో కలిసి,సిద్ధిపేట్ వెలుచుండగా, మార్గ మధ్యములో నారాయణ పేట్ వద్ద, బస్సు, కారు ఢీకొన్నాయి.ఈ ప్రమాదం గురించి ఫోన్ ద్వారా పివిఆర్ కు తెలియజేయ గానే,వెంటనే వెల్లి బాదితులను హైదరాబాద్ వెల్నెస్ హాస్టల్ హాస్పిటల్ తరలించి, మెరుగైనా వైద్యం అందించాలని,వైద్య బృందానికి సూచించారని, ప్రమాద బాధితుల కుటుంబ సభ్యులు తెలియ జేశారు.ఈ ప్రమాదం లో అరుణ్, దీప తోపాటు, వారి పెద్దకుమారుడు రితీష్కు తీవ్ర గాయాలయ్యాయని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి తోపాటు, బాధితుల కుటింబికులు ప్రమోద్, ప్రసాద్, సుమన్, సతీష్, శోభన్, రాజు తదితరులు యున్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం





## రెండో విడత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబడి నటువంటి రుణమాఫీ 2024 లో భాగంగా రెండు లక్షల లోపు రుణాలు కలిగిన రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులు విడుదల లో భాగంగా రెండో విడత లక్ష యాభై వేల లోపు పంట రుణం కలిగిన రైతులకు నిధుల విడుదల కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా హైదరాబాద్ నందు పంపిణీ కార్యక్రమం ప్రారంభించబడింది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమం సమీకృత కలెక్టర్ భవన సముదాయం మీటింగ్ హాల్ నందు రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలనే ఉద్దేశంతో రైతుకు సరైన సమయంలో రుణమాఫీ చేయడం ద్వారా తన పెట్టుబడి ఖర్చులకు మరియు ఎరువులు పురుగుమందుల అవసరాలకు రుణమాఫీ నిధులు పనికి వస్తాయని క్షేత్రస్థాయిలోని రైతులను రుణ విముక్తి చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం కృత నిశ్చయంతో రుణమాఫీ నిధులను విడుదల చేయడం జరిగిందని రెండు లక్షల లోపు రుణాలు కలిగిన రైతులకు కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తాయని ఇప్పటివరకు మొదటి విడతలో భాగంగా జిల్లాలోని 47,968 మంది రైతులకు 238.81 కోట్లు నిధులు జమ కావడం జరిగిందని ,ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిల్లాలోని 21,517 మంది రైతులకు 202.98 కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని, రెండు విడతల్లో జిల్లా వ్యాప్తంగా 69,495 మంది రైతుల కు 441.79 కోట్ల నిధులు జమ కావడం జరిగిందని తెలిపారు. రుణమాఫీకి సంబంధించిన ఎలాంటి సందేహాలు ఉన్న ఫిర్యాదులున్న క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణాధికారి మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారి జిల్లా స్థాయిలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో ప్రత్యేక ఫిర్యాదు విభాగాలు ఏర్పాటు చేయడమైందని అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అందే విధంగా పటిష్ట చర్యలు చేపడుతున్నామని రైతులు ఎలాంటి అపోహలకు పోకుండా తమకు రుణమాఫీ సంబంధించిన సందేహాలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని అదేవిధంగా రుణమాఫీ జరిగిన రైతుల ఖాతాలను రెన్యువల్ చేసి రైతులకు కావాల్సిన డబ్బులను వెంటనే విడుదల చేయాలని బ్యాంకర్లను కోరారు క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ రైతులకు రుణమాఫీకి సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తూ రుణమాఫీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు మరియు బ్యాంకు అధికారులకు మధ్య సమన్వయపరదాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ జిల్లా సహకార శాఖ అధికారి కరుణ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మూర్తి , జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లు అదనపు వ్యవసాయ సహాయ సంచలకులు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (31-07-24)MA_times of varha main (13-2).qxd 7/31/2024 6:28 AM Page 7



## నారాయణపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీలో ఉన్న చిలువేరు శంకర్

**బలపరిచిన యూత్ కాంగ్రెస్**

**మాజీ మండల అధ్యక్షులు అందే నరేష్ యాదవ్**





టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపూర్

సంస్థాన్ నారాయణపూర్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా చిలువేరు శంకర్ ని గెలిపించాలని మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అందే నరేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.మంగళవారం నాడు నరేష్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం పార్టీ పరమైన కార్యక్రమాల్లో క్రియాశీలకమైన టువంటి పాత్ర వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి ప్రజల్లోకి ఎప్పటికప్పుడు చేరవేస్తూ పార్టీకి విధేయుడుగ ఉంటూ యువతకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే చిలువేశంకర్ ని భారి మెజార్టీతో గెలిపించాలని మండలం యువతను కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

## శాలవాతో సత్కరించచన మండల అధ్యక్షులు కొండా గోపి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నూతనంగా చింతకాని మండలం తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన కె. అనంతరాజు ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి, వారిని శాలవాతో సత్కరించారు. కార్యక్రమంలోచింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి జిల్లా నాయకులు అనగాని రామారావు, ఇమ్మడి సత్యనారాయణ ,వందన గ్రామ సర్పంచ్ కొరికిపల్లి శీను,కుందం అనంతరెడ్డి, మండల నాయకులు గోదా మంగయ్య , బక్క సత్యమూర్తి, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి , చింతాల కృష్ణ ,బైరు సుందర్ రావు ,మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9న చలో ఢిల్లీ ఒకరోజు ధర్నా కార్యక్రమం కరపత్రం ఆవిష్కరణ...

**రాష్ట్ర కార్యదర్శి కోహిర్ లాజర్ కరపత్రం ఆవిష్కరించారు**

**ఏబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తాం... కోహిర్ లాజర్**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

చలో ఢిల్లీ ఈనెల ఆగస్టు 9న ఒకరోజు ధర్నా కార్యక్రమం మేడ్చల్ జిల్లా కూకట్పల్లి నియోజకవర్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వై జంక్షన్ లో చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ, కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోహిర్ లాజర్ కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో ఏబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి, యాదగిరి,గురజాల నాగరాజు,సర్వే అశోక్,ఉమేష్ జీవ మాదిగ, తూర్పాటి సాయిలు,సర్పంచ్ భాస్కర్,చట్టబావి రవీందర్,తిట్టబావి ఆశీర్వాదం,పాల్గొన్నారు...

## షేక్ అజీమా కుటుంబానికి అండగా వినయ్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన కాలేయ వ్యాధితో బాధపడుతున్న షేక్ అజీమా కు చికిత్స నిమిత్తం కాచాపూర్ గ్రామానికి చెందిన ఆదిత్య యూత్ ప్రధాన కార్యదర్శి అమ్మ ఫౌండేషన్ సభ్యుడు అయినా ఉ ఒడె వినయ్ రెడ్డి 20.000 రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వినయ్ రెడ్డికి ఆదిత్య యూత్ సభ్యులకు షేక్ అజిమా కుటుంబ సభ్యులు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నారు.

## జిహెచ్ఎంసి నిర్వహిస్తున్న జిఐఎస్ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

**జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:



జిహెచ్ఎంసి పరిధిలో నివసిస్తున్న ప్రజలందరి వివరాలను జిహెచ్ఎంసి రూపొందించిన యాప్ లో పొందుపరిచేందుకు జిహెచ్ఎంసి అత్యంత ప్రతిష్టాత్మకంగా జిఐఎస్ సర్వేను నిర్వహించడం జరుగుతుందని జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ 3 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య అన్నారు.ఈ సందర్భంగా హయత్ నగర్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం జిఐఎస్ సర్వేలో భాగంగా 8 కమర్షియల్ ప్రాపర్టీస్ వెరిఫికేషన్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిసి తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ జిహెచ్ఎంసి హైదరాబాద్ భవిష్యత్తును సగర్వంగా తీర్చిదిద్దేందుకు మ్యాప్ రూపొందించడం జరుగుతుందని,మెరుగైన సమన్వయం ప్రణాళిక కోసం అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి సహజమైన మానవ నిర్మితమైన అన్ని ఆస్తులను మ్యాపింగ్ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు స్మార్ట్ హైదరాబాదులో భాగస్వామ్యం కావాలని జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిఐఎస్ సర్వేలు పాల్గొని ఇంటికి వచ్చే సర్వేయర్ కు పూర్తి సమాచారం అందించాలని, సర్వేయర్ కు వెంటనే అందజేసేందుకు ముందుగా బిల్డింగ్ పర్మిట్, బిల్డింగ్ ఆక్యుఫెన్సీ సర్టిఫికెట్, ఆస్తిపన్ను సంఖ్య, నీటి బిల్లు, విద్యుత్ బిల్లు, యజమాని ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ట్రేడ్ లైసెన్స్ (కమర్షియల్ టాక్స్ కోసం) తాజా పన్ను రసీదు దగ్గర ఉంచుకోవాలన్నారు. ఖచ్చితమైన మ్యాపింగ్ కోసం హై రిజల్యూషన్ చిత్రాలను, ఫీల్డ్ నుండి నేరుగా రియల్ టైం డేటాను సేకరించడానికి సర్వేయర్లు మొబైల్ యాప్ ని ఉపయోగిస్తారని, నగర మౌలిక సదుపాయాల సమగ్ర వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి హయత్ నగర్ వార్డ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మహేందర్,ఏఎంసి దినేష్ సింగ్, ట్యాక్స్ ఇన్స్పెక్టర్ ఆయుబ్ ఖాన్, శివరాజు,శ్రీ బాలసుబ్రమణ్యం, పిఓ బలరాం, అజయ్ సర్వేయర్ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ



టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం

నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో సూర్యాపేట జిల్లా జనరల్ సెక్రెటరీ ఆకుల బుచ్చిబాబు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన రెండు లక్షల రుణమాఫీ సందర్భంగారెండు విడతల్లో కలిపి 18 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశారు. ఇక తొలివిడత రూ. 6,098 కోట్లతో 11.42 లక్షల మంది రైతులకు లక్ష వరకు రుణాలు మాఫీ చేశారు. రెండో విడత రూ.6,500 కోట్లతో 7 లక్షల మందికి లక్షన్నర వరకు రుణాలు మాఫీ చేయనున్నది. రెండు విడతల్లో కలిపి 18.42 లక్షల మందికి రుణమాఫీ వర్తిస్తున్నది. ఇక రెండు లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను ఆగస్టు 15వ తేదీలోపు మాఫీ చేయనున్నారు. దీనికి సంబంధించి అర్హుల లిస్ట్ ఆగస్టు 13 లేదా ఆగస్టు 14వ తేదీన అధికారులు విడుదల చేయనున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుకుంటూ వస్తున్నారు. దీనిలో భాగంగానే ఆరు గ్యారెంటీలను ప్రారంభించారు. మొదట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన రేవంత్ సర్కార్.. తర్వాత ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు లిమిట్ ను పెంచారు అని అన్నారు .ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు విడుదలవారీగా ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఇప్పటికే లక్షనర వరకు చేసిన ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తూన్నారు అని అన్నారు.నాగారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన మాటలను నిలవలేక ప్రజలను మోసం చేసిన పార్టీ టిఆర్ఎస్ పార్టీకి మొన్నటి ఎన్నికలు తగిన బుద్ధి చెప్పిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్ గారు, కన్నెబోయిన వెంకట్ బిక్షం, భయం వెంకన్న, యూత్ టౌన్ ప్రెసిడెంట్ గుద్దేటి సురేష్, మంగదుడ్ల దశరథ, అనంతుల వెంకటయ్య, పరశు రాములు, అవిలయ్య,నసిరుద్దీన్, కోదూరు సంతోష్, మంగయ్య, షేక్ సయ్యద్, జమాల్, తదితరులు గ్రామ రైతులు పాల్గొన్నారు....

## కూకట్ పల్లి లో అంగరంగ వైభవం గా బోనాల ఉత్సవాలు

**జాతర లో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఏవీబి పురం లో జరిగిన అమ్మవారి బోనాల జాతర లో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, శ్రీశ్రీశ్రీ తలుపులమ్మ తల్లి నీలమణి దుర్గమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు,జనసేన నాయకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలో జరిగినది.ఈ పూజ కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన పార్టీ కొల్లా శంకర్,పులగం సుబ్బు,శివ శంకర్, యోగేశ్వర రావు, శ్రీకాంత్,దుర్గారావు,హర్షిత్,అర్జున్,ఈశ్వర్ ,సాయికుమార్, గోవింద ,హిమగిరి, పాల్గొన్నారు...

## జంలం లో మహిళా అదృశ్యం...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జంలం గ్రామానికి చెందిన ముచకూరు శిరీష అనే మహిళా కనబడడం లేదంటూ ఆమె భర్త ముచకూరు సాయిలు మంగళవారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు.. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపిన వివరాల మేరకు జంలం గ్రామానికి చెందిన 35 సంవత్సరాల ముచకూరు శిరీష శనివారం నుండి కనబడడం లేదని భర్త ముచకూరు సాయిలు పిర్యాదు చేశారన్నారు. ఈనెల 27న ఆమె భర్త ముచకూరు సాయిలు నిజామాబాదు వెళ్లి తిరిగి రాత్రి 10గంటలకు ఇంటికి వచ్చేసరికి ఇంట్లో తన భార్య లేదని వెంటనే బంధువులకి ఇండ్లలో విచారణ చేపట్టినా ఫలితం లేదని శిరీష భర్త సాయిలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.ఎత్తు సుమారు 5అడుగులు ఉందని తెలిపారు.ఆమె ఆచూకీ లభించిన యెడల ఎడపల్లి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగలరు.

## గ్రామపంచాయతీ సిబ్బంది ముందస్తు అరెస్ట్..



టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ సిబ్బంది రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ నెల 31అసెంబ్లీ ముట్టడి కి పిలుపునివ్వగా మంగళవారం నాగారం మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ముందస్తు అరెస్టులు ఏ ఎస్ ఐ వెంకట రాములు చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో గ్రామపంచాయతీ సిబ్బంది మండల ప్రధాన కార్యదర్శి ఎస్. నాగ చారి ఉపాధ్యక్షులు చిప్పలపల్లి మల్లయ్య ఈదుల యాదగిరి మైనర్ సతీష్ వడ్డే యాదగిరి సత్తయ్య తదితరులు ఉన్నారు.

## తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం కోసం రౌండ్ టేబుల్ సమావేశం

**బుధవారం బస్టాండ్ లో ఉదయం 9 గంటలకు ఉంటుంది.**

**అన్ని పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు హాజరుకావాలని విజ్ఞప్తి**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి/ తిరుమలగిరి



జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య తిరుమలగిరి మండల పరిసర ప్రాంత ప్రజలకు ముఖ్యంగా తిరుమల గిరి పట్టణ ప్రజలకు వివిధ పార్టీల నాయకులకు, మేధావులకు, విద్యా వంతులకు, ప్రజా సంఘాల నాయకులకు, కుల సంఘాల నాయకులకు మీ అందరికీ పేరుపేరునా నమస్కారాలు తిరుమలగిరి బస్ డిపో నిర్మాణం కోసం పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలు పాల్గొని తిరుమలగిరి బస్టాండ్ లో రేపు అనగా బుధవారము ఉదయం 9 గంటలకు బస్ డిపో నిర్మాణం కోసం రౌండ్ టేబుల్ సమావేశం కలదు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి తిరుమలగిరి పార్టీలకు అతీతంగా ప్రజలంతా మేమేకమై తిరుమలగిరి బస్ డిపో నిర్మాణాన్ని సాధించుకోవడం కోసం మనమంతా ఐక్యం కావలసిన అవసరము ఉన్నది. మోతుకూరులో ఆర్టీసీ అధికారులు డిపో నిర్మించడం కోసం స్థలాన్ని పరిశీలన చేయడం జరిగింది. కానీ ఆర్టీసీ అధికారులకు మోత్కూర్లో డిపో నిర్మించడం మనస్పూర్తిగా లేదు మన తిరుమలగిరి వాసులు డిపో కావాలని మనం అడగకపోవడం మనకు నష్టం జరిగే అవకాశం ఉన్నది అందుకని మనం అన్ని పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాల కు అతీతంగా ప్రజలంతా ఏకమై మన బస్ డిపో నిర్మాణాన్ని సాధించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అందరూ హాజరై మీ సలహా సూచనలు ఇచ్చి బస్ డిపో నిర్మాణం కోసం జరిగే కృషిలో పాలుపంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
31-07-2024




# కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉదయ్ రావు నియామకం

**నియామక పత్రాన్ని అందజేసిన జగదీశ్వర్ గౌడ్....**

**కాంగ్రెస్ పార్టీకి నా పై ఉన్న నమ్మకాన్ని వమ్ము కాకుండా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తాను...ఉదయ్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల ఉదయ్ రావు కూకట్ పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా నియమితు లయ్యారు. మంగళవారం శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ని ఉదయ్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జగదీశ్వర్ గౌడ్ ఉదయ్ రావుకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఉదయ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తనపై కాంగ్రెస్ పార్టీకి నా పై ఉన్న నమ్మకాన్ని వమ్ము కాకుండా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి రావడానికి కారణమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్సీ కాలనిలో విద్యుత్ స్తంభాల కొరత

**అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజల విజ్ఞప్తి**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:





వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కడారిగూడెం గ్రామం లోని ఎస్సీ కాలనీ(3వ వార్డు)లో ఒకే ఒక్క విద్యుత్ స్తంభానికి సుమారు 15 నుండి 20 కుటుంబాలకు సంబంధించిన విద్యుత్ వైర్లను కనెక్షన్ ఇవ్వడం తో, కొన్ని ఇండ్లకు విద్యుత్ సరఫరా అందకుండా అంతరా యం కలుగుతుందనీ కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ స్థంభం కొన్ని గృహాలకు దూరంగా ఉండడం వలన ఇండ్లపైనుండి విద్యుత్ తీగలు వెళ్లడంతో వర్షాకాలంలో కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉంది. విద్యుత్ తో ఏదైనా ప్రమాదాలు జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గతం నుండి నేటి వరకు వాహనాల రాకపోకలతో వైర్లు తగిలి తీగలు తెగిపోతున్న సందర్భాలు చాలా ఉన్నాయి అని అన్నారు. ఈ సమస్యపై గతంలో ప్రజాప్రతినిధులకు అధికారులకు చెప్పినా కూడా మాకు విద్యుత్ స్తంభాలు ఇవ్వలేదు. కావున ఉన్నతాధికారులు స్పందించి ఈ కాలనీ (3వ వార్డు)లో రెండు విద్యుత్ స్తంభా లను మంజూరు చేసి, మా సమస్యను తీర్చాలని అధికారులకు కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కూకట్ పల్లిలో అంబరాన్ని అంటిన బోనాల సంబరాలు

**అమ్మవార్ల కు ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్, జీవిఆర్**

**ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య లతో విలసిల్లాలి..బండి రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం లో బోనాల ఉత్సవాల సంబరం కొనసాగుతుంది. మంగళవారం కూకట్పల్లి డివిజన్ ఏవిబి పురంలో లో ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు వాసు ఆధ్వర్యంలో తలపులమ్మ తల్లి,పాతపట్నం వేలవేణి దుర్గమ్మ అమ్మవార్ల బోనాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు హజారై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని బండి రమేష్ ఆకాంక్షించారు.బస్తీలోని మహిళలు మేడ తాళాలతో బోనాలతో తరలివచ్చి అమ్మవారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో మేకల రమేష్, చందర్ రావు, ప్రవీణ్ కుమార్, రంగస్వామి, కొడుకు అప్పారావు, కిరణ్ ,పాపారావు, జీవరత్నం, వెంకట్రావు, పాల్గొన్నారు..

# ఆర్థిక సాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన కాలేయ వ్యాధితో బాధపడుతున్న షేక్ అజీమా కు చికిత్స నిమిత్తం కాచాపూర్ గ్రామానికి చెందిన ఆదిత్య యూత్ ప్రధాన కార్యదర్శి అమ్మ ఫౌండేషన్ సభ్యుడు అయినా ఉండె వినయ్ రెడ్డి 20.000 రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వినయ్ రెడ్డికి ఆదిత్య యూత్ సభ్యులకు షేక్ అజిమా కుటుంబ సభ్యులు ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు.

# సమాజ సేవలో బాబురావు చేసిన సేవలు మరువలేనివి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు సేవలు మరువలేనివని లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా అధ్యక్షుడు సుబ్బారావు, సెక్రటరీ పోశెట్టి అన్నారు. వారు సూచించిన సేవా మార్గంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా సమితి పనిచేస్తుందని వారు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు 68వ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ పిల్లలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు, పోశెట్టి మాట్లాడుతూ ఘట్టమనేని బాబురావు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 డైరెక్టర్ గా పనిచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. వారి అడుగుజాడల్లో వారు సూచించిన సేవా మార్గంలో తాము కూడా నడవడం జరుగుతుందని చెప్పారు. ఘట్టమనేని బాబురావు 68వ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రెటరీ శ్రీనివాసరావు, జోనల్ చైర్మన్ నవిత, సభ్యులు రాజ్యలక్ష్మి, రమాదేవి వెంకటలక్ష్మి, సవిత, మంజూష, తదితరులు పాల్గొన్నారు.

# కేరళలో రెండు రోజుల పాటు సంతాప దినం

**తిరువనంతపురం:** జులై 30.31 తేదీలలో సంతాప దినాలు పాటించనున్నట్లు కేరళ ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ కార్యకలాపాలన్నింటినీ వాయిదా వేశారు. భారీ వర్షానికి అనేక చోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయి. ఇప్పటి వరకు దాదాపు 84 మంది చనిపోయారని సమాచారం. ఇంకా వందలాది మంది శిథిలాల కింద చిక్కుకుపోయి ఉన్నారు. కేరళలోని వాయనాడ్ లో ఊహించనంతటి విపత్తు ఏర్పడింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ " విపత్తు తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, ఇతర పార్టీ నాయకులు సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ఈ సంక్షోభం నుంచి గట్టేందుకు తోడ్పడతామన్నారు" అని తెలిపారు. వాయనాడ్ విపత్తును ఎదుర్కొంటున్న కేరళకు సాయపడేందుకు కర్నాటక ప్రభుత్వం కూడా ముందుకు వచ్చింది. అన్ని విధాల సాయపడతామని కర్నాటక సిఎం సిద్దరామయ్య హామీ ఇచ్చారు. " ఈ కష్ట సమయంలో కేరళ ప్రజలకు మేము అండగా ఉన్నాము.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి రోజును సెలువుదినంగా ప్రకటించాలి

**పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో లిఖించాలి**

**తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



బహుజన విప్లవ వీరుడు, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి (ఆగష్టు18) రోజును సెలవు దినంగా ప్రకటించా లని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ మొగుల్ సామ్రాజ్యాన్ని ఎదురించి గోల్కొండ కోటను జయించిన గొప్పవీరుడు పాపన్న గౌడ్ అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయనకు సముచిత గౌరవం ఇవ్వాలని కోరారు. భావి తరాలకు తెలిసే విధంగా, పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో లిఖిం చాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహన్ని తక్షణమే ఏర్పాటు చేయాలనీ కోరారు. జనగాం జిల్లాను పాపన్న జిల్లాగా ఆగష్టు 18 లోపు ప్రకటించి, వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ధాన్యం స్కాం.. 1100 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)..

టెండర్ పిలిచామని చెప్పారు. టెండర్ వేసిన ఆ నలుగురు ఎవరు? వాళ్లు బియ్యం ఎందుకు సేకరించడం లేదు? డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారు?' అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎవరెవరి దగ్గర ఎంతెంత వసూలు చేస్తున్నారో తమ దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. అందుకే హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. 'ఇది చిన్న స్కామ్ కాదు.. రూ.1100 కోట్ల కుంభకోణం మంత్రికి తెలియకుండానే ఈ ప్రభుత్వంలో చాలా జరుగుతున్నాయి. రూ.1100 కోట్ల కుంభకోణంపై తప్పకుండా హౌస్ కమిటీ వేయాలి. మేము చెప్పేంది మీకు రుచించాలని ఏమీ లేదు. కానీ, అధికారం ఉంది కాదా అని బుల్డోజ్ చేస్తామడం సరికాదు' అని మండిపడ్డారు. ప్రభుత్వం సమాధానం సంతృప్తికరంగా లేదు కాబట్టి సభ నుంచి వాకౌట్ చేస్తున్నామని కేటీఆర్ చెప్పారు.

## ధాన్యం కొనుగోళ్లలో గోల్‌మాల్

ప్రభుత్వం నిర్వహించిన ధాన్యం కొనుగోలు టెండర్లలో గోల్‌మాల్ జరిగిందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశంపై సభాసంఘం వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టెండర్లలో క్వింటాలు రూ. 2,007కు కోట్ చేస్తే మిల్లర్ల నుంచి రూ.2,223 వసూలు చేశారని ఆరోపించారు. అదనంగా రూ. 220 చొప్పున వసూలు చేసిన మొత్తం రూ.750 కోట్లు ఎక్కడికి పోయాయో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం అసెంబ్లీలో బడ్జెట్‌పై పద్దుల చర్చలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా ధాన్యం ఉత్పత్తి, సేకరణ గణనీయంగా పెరిగిందని తెలిపారు. 2020లో కరోనా సమయంలోనూ 1.41 కోట్ల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని చెప్పారు. ఆ సమయంలో పౌరసరఫరాలశాఖ మంత్రిగా తాను ఉన్నందుకు గర్వపడుతున్నానని పేర్కొన్నారు. 2023-24లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్విచ్ఆఫ్ చేసినట్టు ధాన్యం కొనుగోళ్లు 41లక్షల టన్నులకు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతుల్లో సంతోషంతో నా జన్మ ధన్యమైంది

(మొదటి పేజీ తరువాయి)..

ఇచ్చిన మాట ప్రకారం ఎనిమిది నెలల్లోనే రైతు రుణమాఫీ అమలు చేశామని చెప్పారు.

## నెహ్రూ, శాస్త్రితోనే హరిత విప్లవం : సీఎం

జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రితోనే దేశంలోనే హరిత విప్లవం వచ్చిందని సీఎం చెప్పారు. జైజవాన్, జైకిసాన్ నినాదాలతో దేశ భద్రత, ఆహార భద్రతకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చిందని గుర్తు చేశారు. రైతులకు మేలు చేసేందుకే భాక్రానంగల్, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులు నిర్మించిందనీ, పేద రైతులకు తక్కువ వడ్డీలకు రుణాలిచ్చేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయికరణ చేసిందన్నారు. సోనియా గాంధీ నేతృత్వంలోని మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తెచ్చిందనీ, రూ.72 వేల కోట్ల రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. విత్తనాలు, ఎరువుల సబ్సిడీ, ఉచిత విద్యుత్, పంటల బీమా, మద్దతు ధరలను అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు గత ప్రభుత్వం అప్పుల పాల్జేసి తెలంగాణను తాకట్టు పెట్టిందని ముఖ్యమంత్రి అన్నారు. తాకట్టు నుంచి తెలంగాణను విడిపించి, రుణాల భారం తగ్గించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పులకు తమ ప్రభుత్వం ఈ ఎనిమిది నెలల్లో రూ.43 వేల కోట్లు కిస్తీలు చెల్లించిందని చెప్పారు. రుణవఫీకి నిధులు జమ చేసిన ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఆర్థిక శాఖ అధికారుల బందానికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటు రైతు రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల లోపు ఉచిత గృహ విద్యుత్తు, రూ.500కు గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసి చిత్తశుద్ధి చాటుకున్నామని అన్నారు.

# గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్

**రిమాండ్‌కి తరలించిన కూకట్‌పల్లి పోలీస్‌లు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రాంతంలో గంజాయి సేవిస్తూ అమ్ముతున్నట్టు గా వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు కూకట్ పల్లి ఏసీపీ సీఐ ముత్తు ఆదేశాల మేరకు డిఎల్ వెంకటేశం ఆధ్వర్యంలో ఎస్ ఐ ఇంద్రసేనా రెడ్డి, సిబ్బంది కలిసి మూసపేట్ మెట్రో స్టేషన్ పక్కన గల పాడుబడ్డ బిల్డింగ్ ఖాళీ స్థలంలో రైడ్స్ చేసి గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకొని చిన్న పాకెట్ లలో ఉన్న (12 ప్యాకెట్లను) అనగా సుమారు 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులను రిమాండ్ కి తరలించడం జరిగింది... అరెస్టు చేయబడిన వ్యక్తులు.. ఏ 1) లింగా రెడ్డి సాయి వెంకట కృష్ణ రెడ్డి సన్ /ఓ లేట్. శ్రీనివాస్ రెడ్డి, వయస్సు 25 సంవత్సరాలు, ఓసీసీ ప్రైవేట్ ఉద్యోగం, కులం: రెడ్డి, ఆర్ /ఓ మైత్రి నగర్, కూకట్‌పల్లి, ఎన్/ఓ ఒంగోలు, ఏపీ రాష్ట్రం.ఏ 2) తన్నేరు మహేందర్ ఏ మహి సన్ /ఆఫ్ తన్నేరు శ్రీను, వయస్సు 25 సంవత్సరాలు, ఓసీసీ ఐస్ క్రీమ్ విక్రేత, ఆర్ /ఓ వెంకటేశ్వర నగర్ కాలనీ, జగద్గిరిగుట్ట, హైదరాబాద్, ఎన్ /ఓ చీరాల, ఒంగిల్, ఏపీ రాష్ట్రం..ఏ 3) కొమ్ము రాకేష్, రాకీ సన్ /ఆఫ్, కొమ్ము సాంబయ్య, వయస్సు 22 సంవత్సరాలు, **occ** డెలివరీ బాయ్,ఆర్ /ఓ ఇందిరమ్మ హిల్స్, రాజీవ్ గాంధీ నగర్, జగద్గిరిగుట్ట

# సిపిఐ మండల కార్యదర్శిగా ఎండి ఫయాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



28వ తారీకు జరిగిన సిపిఐ విస్తృత సమావేశంలో ఎండి ఫయాజ్ ను మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శి ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ కు జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లకు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లముల యాదగిరి , కంబాల శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపాడు. సిపిఐ పార్టీ నాపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు నా శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పాటుపడతానని ఆయన అన్నారు.

# పరిశుభ్రత పాటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి




ప్రస్తుత సీజన్ లో గ్రామీణ ప్రాంత ప్రజలలోవిద్యార్థులలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత వుంటూ పరిశుభ్రత పాటించాలని జెడ్పిఎచ్ఎస్ తాటిపాముల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఆరోగ్య శాఖ సిబ్బంది ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశ వర్కర్ ఐలా సునీత ఆధ్వర్యంలో తాటిపాముల ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధుల నివారణ పై అవగాహన కల్పించారు. సంధ్యారాణి మాట్లాడుతూ ఈగలు, దోమలు ప్రబలకుండా పరిశు భ్రమైన వాతావరణం ఉంచుకోవాలని, నిల్వవుండే నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యాయులు టిప్రభాకర్, కే.సీత, డాక్టర్ ఎం లింగయ్య, కే సంతోష్ కుమార్, ఎన్ బాలకిషన్, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెను విషాదం

(మొదటి పేజీ తరువాయి)..

ఆవాసాలు నేలమట్టమయ్యాయి. అట్టమాలా, నూల్‌పుజా గ్రామాలు కూడా తీవ్రంగా దెబ్బతి న్నాయి. ముండకై గ్రామం ఆనవాలు కూడా కన్పించడం లేదు. వాయనాడ్ జిల్లా కేంద్రంలోని ఆస్పత్రి వద్ద మృతుల బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతదేహాలను నేలపై వరుసగా ఉంచడంతో వాటిని గుర్తించేందుకు బంధువులు ఆరాటపడుతున్న దృశ్యాలు అందరినీ కలచి వేస్తున్నాయి. వాయనాడ్‌లో 45 శిబిరాలను ఏర్పాటు చేశామని, వాటిలో మూడు వేల మందికి పైగా ఆశ్రయం కల్పించామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 118 సహాయ శిబిరాలను ఏర్పాటు చేశామని, వాటిలో 5,500 మందికిపైగా ప్రజలు తలదాచుకుంటున్నారని వివరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066